# కె.ఇ.ఐ నుండి అగ్ని నిరోధక కేబుళ్లు

హైదరాబాద్, అక్టోబర్ 27

అధిక, తక్కువ స్థాయి టెన్షన్ కలిగిన కేబుల్ తయారీలో దేశంలో మూడవ స్థానంలో ఉన్న కెఇఐ పరిశ్రమలు కాన్‌ఫ్లేమ్ పేరిట అగ్ని నిరోధక కేబుళ్లను మార్కెట్లో ప్రవేశపెట్టింది. భారీ వాణిజ్య సముదాయాలు, బహుళ అంతస్తుల భవనాలలో ఈ మధ్య పెరుగుతున్న షార్ట్‌సర్క్యూట్ ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, వాటిని నివారించేందుకు అత్యాధునిక పివిసి కాంపౌండ్, సింగిల్ కోర్ అన్‌షీటెడ్ కాపర్‌తో కూడిన కేబుల్స్‌ను ప్రవేశపెట్టినట్లు సంస్థ సిఎండి అనిల్ గుప్తా తెలిపారు. ఈ వైర్లు కాలిపోవడం, నల్లపొగను విరజిమ్మడం, మంటలను వ్యాప్తి చేయడం నిరోధిస్తాయని పేర్కొన్నారు. వెయ్యి కోట్ల రూల టర్నోవర్ నమోదు చేస్తున్న 40 సంవత్సరాల తమ కంపెనీ నుండి కేబుల్స్, హౌసింగ్ వైర్లు, స్టెయిన్ స్టీల్ వైర్లు, జీరో హాలోజెన్ వైర్లు, బ్రెయిడెడ్ కేబుల్స్ తయారవుతున్నాయని తెలిపారు. వివిధ రాష్ట్రాల విద్యుత్ సంస్థలు, భారీ విద్యుత్ ఉపకరణాల పరిశ్రమలకు తాము సరఫరాదారులుగా ఉన్నామని, ప్రపంచ వ్యాప్తంగా 27 దేశాలలో తాము కార్యకలాపాలు కొనసాగిస్తున్నామని, విదేశీ మార్కెట్ ద్వారా సంస్థ ఆదాయంలో 15 శాతం సమకూరుతున్నదని తెలిపారు.